24

# SUMMATIVE ASSESSMENT - I (2017-18)
# SOCIAL STUDIES – PAPER – II
(Telugu Medium)

A

Class : IX
Max. Marks : 40

No. of Questions: 80
Time : 2.45 Hrs.

---

**సూచనలు :**

1. ప్రశ్నపత్రం **బుక్‌లెట్**గా ఇవ్వబడుతుంది.
2. **అన్ని** ప్రశ్నలు బహుళైచ్ఛికముగా ఉంటాయి.
3. **అన్ని** ప్రశ్నలకు జవాబులు OMR పత్రం నందు **(బ్లూ/బ్లాక్)** పెన్‌తో గుర్తించాలి.
4. ప్రశ్నకు సరైన సమాధానాన్ని గుర్తించిన తర్వాత OMR నందు ప్రశ్న సంఖ్య ఎదురుగా ఉన్న సరైన వృత్తాన్ని పెన్నుతో పూర్తిగా నింపాలి.
   **ఉదా :-** ప్రశ్నకు జవాబు 3 అయితే ఇలా పూర్తిగా నింపాలి.
   ① ② ● ④
5. వృత్తంలో ✓, × ఇటువంటి గుర్తులతో నింపినచో జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.
6. ఒకే ప్రశ్నకు ఒకటి కంటె ఎక్కువ జవాబు నింపినా దిద్దినా OMR పత్రం మూల్యాంకనం చేయబడదు.
7. నిర్ణీత కాల వ్యవధిలో జవాబులు పూర్తిచేసి OMR పత్రం ఇన్విజిలేటర్‌నకు ఇవ్వాలి.

---

1. పునరుజ్జీవన కాలంలో వచ్చిన మార్పులు :
   1. పుస్తకాలు సామాన్యులకు కూడా అందుబాటులోకి రావటం.
   2. మానవ జీవితాలపై మతం నియంత్రణ బలహీనమవ్వటం.
   3. భౌతిక సంపద, అధికారం, కీర్తి పట్ల ప్రజలు బలంగా ఆకర్షించబడటం.

   (1) 1, 2 మాత్రమే (2) 2, 3 మాత్రమే
   (3) 1, 3 మాత్రమే (4) 1, 2 మరియు 3

2. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆవిరి యంత్రం | a. | కొలంబస్ |
| 2. | అమెరికా | b. | జేమ్స్ వాట్ |
| 3. | పక్కా రోడ్లు | c. | మెక్ డం |

   (1) 1 – a, 2 – b, 3 – c (2) 1 – c, 2 – b, 3 – a
   (3) 1 – b, 2 – a, 3 – c (4) 1 – a, 2 – c, 3 – b

3. సరైన వాక్యం / వాక్యాలను గుర్తించండి.
   (i) అమెరికా వలస రాజ్యాల వారు "ప్రాతినిధ్యం లేకుండా పన్ను లేదు" అనే నినాదాన్ని లేవదీశారు.
   (ii) అమెరికాకు గుర్తుగా "కొలంబియా స్థూపం" కు బదులు "స్వేచ్ఛా స్థూపం" ను గుర్తించారు.

   (1) (i) మాత్రమే (2) (ii) మాత్రమే
   (3) రెండూ సరైనవే (4) రెండూ సరికావు

4. ఫ్రెంచి సమాజంలో ప్రభుత్వానికి పన్నులు కట్టేవారు :
   (1) మతాధికారులు (2) కులీన వర్గాల వారు
   (3) రైతులు (4) వీరందరూ

5. దేవుని దయతోనూ, జాతి కోరిక ప్రకారమూ 'ప్రజల రాజు' సింహాసనం అధిష్ఠిస్తున్నాడని ఎవరి విషయంలో చెప్పబడింది ?
   (1) 18 వ లూయీ (2) 16 వ లూయీ
   (3) 10 వ ఛార్లెస్ (4) లూయీ ఫిలిప్

6. క్రింది సంఘటనలను కాలక్రమంలో అమర్చండి.
   (i) ఫ్రెంచి విప్లవం
   (ii) భారత స్వాతంత్ర్యం
   (iii) ఇంగ్లాండు విప్లవం

   (1) (i), (ii), (iii) (2) (ii), (iii), (i)
   (3) (i), (iii), (ii) (4) (iii), (i), (ii)

7. 1834 లో ప్రష్యా, చొరవతో సరుకులు, ప్రజలు, పెట్టుబడి ఎటువంటి ఆటంకాలు లేకుండా తరలింపబడేలా ఏకీకృత ఆర్థిక ప్రాంతం జోల్వెరిన్ ఏర్పాటు చేశారు. ఇది ఒక :
(1) సుంకాల సమాఖ్య (2) కార్మికుల సమాఖ్య
(3) రైతుల సమాఖ్య (4) ప్రభువుల సమాఖ్య

8. లియోనార్డో డా విన్సీ పెయింటింగ్ ను గుర్తించండి.
(i) మోనాలిసా (ii) ది లాస్ట్ సప్పర్
(1) (i) మాత్రమే (2) (ii) మాత్రమే
(3) (i) మరియు (ii) (4) ఏదీ కాదు

9. క్రింది వాక్యాలను పరిశీలించండి : ఈ వాక్యాలతో సంబంధం ఉన్న అంశం :
(i) సొంత రాజకీయ క్లబ్బులు, వార్తాపత్రికలు ప్రారంభించారు.
(ii) రాజకీయ హక్కులు ఉండాలన్నది వాళ్ళ ప్రధాన కోరికలలో ఒకటి.
(iii) ఓటుహక్కు, శాసన సభకు పోటీచేసే హక్కు, రాజకీయ పదవి చేపట్టే హక్కు కావాలని పోరాడారు.
(1) ఫ్రెంచి విప్లవంలో మహిళలు (2) ఇంగ్లాండు విప్లవంలో భూస్వాములు
(3) రష్యా విప్లవంలో రైతులు (4) అమెరికాలో మతాధికారులు

10. మధ్య యుగాలలో ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక జీవితాన్ని శాసించినది :
(1) రాజ్యము (2) చర్చి
(3) భూస్వామ్యము (4) శాస్త్రము

11. స్టువర్ట్ రాజవంశమునకు చెందిన జేమ్స్ I ప్రకారము రాజుకి సర్వాధికారాలు వీరి నుండి సంక్రమిస్తాయి :
(1) దేవుడి నుండి (2) ప్రజల నుండి
(3) పార్లమెంటు నుండి (4) వారసత్వము నుండి

12. ఇటలీ ఏకీకరణ కోసం 'యంగ్ ఇటలీ' అన్న రహస్య సంఘాన్ని స్థాపించిన వారు
(1) కవూర్ (2) మాజిని
(3) గారిబాల్డి (4) ఇమాన్యుయెల్ II

13. వెనిస్ రచయిత్రి ఫెడీల్ గణతంత్రాన్ని ఈ క్రింది విషయంలో / విషయాలలో విమర్శించింది :
(1) స్వేచ్ఛకు చాలా పరిమితమైన నిర్వచనాన్ని ఇచ్చినందుకు.
(2) స్త్రీల అభిప్రాయాలకంటే పురుషుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిచ్చినందుకు
(3) స్వేచ్ఛకు చాలా పరిమితమైన నిర్వచనాన్ని ఇచ్చినందుకు మరియు స్త్రీల అభిప్రాయాలకంటే పురుషుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిచ్చినందుకు.
(4) ఏవీ కావు.

14. మార్టిన్ లూథర్ కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారోద్యమంలో ఈ క్రింది అంశాన్ని ప్రబోధించలేదు :
(1) దేవునితో సంబంధం ఏర్పరచుకోటానికి మత గురువు అవసరం లేదు.
(2) బైబిలుని లాటిన్ భాషలో మాత్రమే చదవాలి.
(3) దేవునిలో పూర్తి విశ్వాసం ఉంచాలి.
(4) విశ్వాసం ఒక్కటే సరైన జీవనం, స్వర్గ ప్రవేశం కల్పించ గలదు.

15. "రిపబ్లిక్ కి శత్రువులుగా అతడు భావించిన వాళ్లందరినీ అరెస్టు చేసి, జైలుకు పంపించి విప్లవ ట్రిబ్యునల్ ద్వారా విచారించే వాళ్లు. వాళ్లు 'దోషులు' గా న్యాయ స్థానం నిర్ధయిస్తే గిల్లెటిన్ ద్వారా చంపేసే వాళ్ళు." ఈ సమాచారం తెలియచేసే అంశం :
(1) రాబిస్పియర్ - భీతావహ పాలన
(2) హిట్లర్ - నాజీ పాలన
(3) ముస్సోలినీ - ఫాసిజం
(4) స్టాలిన్ - కమ్యూనిజం

16. ఇతర దేశాలన్నింటికంటే ముందే బ్రిటన్ ఉత్పత్తిలో గణనీయమైన మార్పులను సాధించింది. ఫలితంగా ప్రపంచ కర్మాగారంలో బ్రిటన్ రూపొందింది. దీనికి సహకరించిన అంశం కానిది :
(1) వాతావరణం వస్త్ర పరిశ్రమకు ఎంతో అనుకూలంగా ఉండటం.
(2) బొగ్గు, ఇనుము సమృద్ధిగా ఉండటం.
(3) బొగ్గు గనులు ఓడ రేవులకు దగ్గరగా ఉండటం.
(4) బ్రిటన్ యూరప్ కు చెందిన దేశం కావడం.

17. 20 వ శతాబ్దం ఆరంభం నాటికి యూరప్‌లో పారిశ్రామిక శక్తిగా బ్రిటన్‌ను సవాలు చేసిన దేశము.
(1) ఫ్రాన్సు – ఉక్కు ఉత్పత్తిలో
(2) ఫ్రాన్సు – బొగ్గు ఉత్పత్తిలో
(3) జర్మనీ – ఉక్కు ఉత్పత్తిలో
(4) జర్మనీ – బొగ్గు ఉత్పత్తిలో

18. M.N. రాయ్ కు ఈ క్రింది అంశంతో సంబంధం కలదు.
(1) చంద్రయాన్
(2) స్వచ్ఛ భారత్
(3) భారత కమ్యూనిస్ట్ పార్టీ
(4) డోక్లాం సరిహద్దు వివాదం

19. హృదయానికి రక్త ప్రసరణకు గల సంబంధాన్ని కనిపెట్టినది :
(1) విలియం హార్వే
(2) రోజర్ బాకాన్
(3) గెలీలియో
(4) నికోలస్ కోపర్నికస్

20. "పారిశ్రామిక విప్లవం" అనే పదాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తి
(1) ఫ్రెడరిక్ ఏంగెల్స్
(2) ఆర్నాల్డ్ టోయిన్ బీ
(3) కార్ల్ మార్క్స్
(4) జార్జెస్ మిచెలెట్

21. ఒక బరువైన రాయిని, ఒక దూది ఉండని కొంత ఎత్తు నుంచి వదిలినప్పుడు ఏది ఎక్కువ వేగంతో కిందకు పడుతుంది? ఈ విషయాన్ని పీసా శిఖరం నుండి ప్రయోగపూర్వకంగా నిరూపించినది ఎవరు ?

(1) బరువైన రాయి – కోపర్నికస్ (2) దూది ఉండ – కోపర్నికస్

(3) బరువైన రాయి - గెలీలియో (4) రెండూ ఒకే వేగంతో పడతాయి - గెలీలియో

22. మొదటగా కాగితాన్ని కనుగొన్న వారు ఎవరు ?

(1) భారతీయులు (2) జర్మన్లు

(3) చైనీయులు (4) ఆంగ్లేయులు

23. కార్ల్‌మార్క్స్, ఎంగెల్స్‌ల అభిప్రాయంలో పెట్టుబడిదారీ విధానం :

A. చరిత్రలో ప్రగతిశీల అంశము.

B. పెట్టుబడిదారులను, కార్మికులను మానవత్వం నుంచి దూరం చేసే దోపిడీ విధానము

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B (4) A కాదు B కూడా కాదు

24. ఈ క్రింది వారిలో సామ్యవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి

(1)  (2) 

(3)  (4) 

25. బ్రిటన్‌లో చేయబడిన 'మొక్కజొన్న చట్టాలు' వీరి ప్రయోజనాలకు ఎక్కువ వ్యతిరేకము:

(1) భూస్వాములు (2) ఉత్పత్తిదారులు

(3) వృత్తి నిపుణులు (4) శ్రామిక ప్రజలు

26. క్రింది దేశాలను అవి ఉన్న ప్రదేశం ఆధారంగా పడమర నుండి తూర్పుకు అమర్చండి.

(1) చైనా, అమెరికా (USA), ఇంగ్లాండ్ (2) అమెరికా (USA), ఇంగ్లాండ్, చైనా

(3) అమెరికా (USA), చైనా, ఇంగ్లాండ్ (4) ఇంగ్లాండ్, అమెరికా (USA), చైనా

27. ఇటలీ ఒక ద్వీపకల్ప దేశం. ఆ దేశానికి మూడు వైపుల ఆవరించబడిన సముద్రం ఏది ?

(1) మధ్యధరా సముద్రము (2) ఉత్తర సముద్రము

(3) కాస్పియన్ సముద్రము (4) నల్ల సముద్రము

28. 'ప్రార్థించే చేతులు' చిత్రాన్ని గీసినది



(1) ఆండ్రియాస్ వెసాలియస్ (2) ఆల్బ్రెక్ట్ డ్యూరర్

(3) లియొనార్డో డావిన్సి (4) మైఖెలాంజిలో

29. "సోషల్ కాంట్రాక్ట్" పుస్తకం రాసినది

(1) రూసో (2) ఎరాస్మస్

(3) థామస్ మూర్ (4) ఫ్రెడ్రిక్ ఎంగెల్స్

30. క్రిందివి డిమాండు లుదిజంకు సంబంధించినవి కాదు ?

(1) కనీస వేతనం

(2) మహిళల, పిల్లల పనిభారం తగ్గించడం

(3) కార్మిక సంఘాలుగా ఏర్పడే హక్కు

(4) యంత్రాలను పగలగొట్టే హక్కు

31. 'ఎరాస్మస్' వ్రాసిన 'ప్రెయిజ్ ఆఫ్ ఫాలీ' లోని అంశము :

(1) మూఢ నమ్మకాలపై ఆధారపడిన చర్చి ఆచారాల విమర్శ

(2) మరణానంతర జీవనంపై చర్చ

(3) గ్రీకు భాషా సాహిత్యాల ప్రశంస

(4) మతపర కళల ప్రాధాన్యత

32. ఫ్రాన్సును పాలించని రాజు

(1) నెపోలియన్ (2) లూయీ ఫిలిప్

(3) ఛార్లెస్ - X (4) జేమ్స్ - I

33. "ఫ్రెంచి సమాజంలోని మొదటి రెండు ఎస్టేటుల సభ్యులు పుట్టుకతోనే కొన్ని ప్రత్యేక హక్కులు పొందేవాళ్ళు." - దీనిపై మీ అభిప్రాయం :

(1) ఆ రెండు ఎస్టేటులలోని వారు ఉన్నత విద్యావంతులు కనుక ఇది ఆమోద యోగ్యమే.

(2) వాళ్ళు మతాధికారులు కనుక వాళ్ళకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉండవచ్చు.

(3) ఇది తప్పు, పుట్టుకతో అందరూ సమానమే.

(4) ధనికులు, పేదల మధ్య కొంత తేడా ఉండడం సహజమే.

34. విప్లవాలలో మహిళలు పాత్రపై నీ అభిప్రాయం ఏమిటి ?

(1) పోరాడితే గాని హక్కులను పొందలేము.

(2) మహిళలు పోరాటాల వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది.

(3) మహిళలు విప్లవాలలో పాల్గొనరాదు.

(4) జాతీయ ఉద్యమాలను, విప్లవాలను నేను సమర్థించను.

35. నీ అభిప్రాయంలో ప్రజలు స్వేచ్ఛగా వారి అభిప్రాయాలు వెల్లడించగల ప్రభుత్వం :

(1) నియంతృత్వం (2) రాచరికం

(3) భూస్వామ్యం (4) ప్రజాస్వామ్యం

36. పారిశ్రామిక విప్లవ కాలంలోని బాల కార్మికుల పరిస్థితి మీకు తెలుసు. అయితే మన సమాజంలో ఇంకా బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. దీనిపై నీవెలా ప్రతిస్పందిస్తావు ?

(1) బాల కార్మికులకు వైద్య సదుపాయాలు కల్పించాలి.

(2) బాల కార్మికుల వేతనాలు పెంచాలి.

(3) బాల కార్మికులకు జీవిత భీమా సౌకర్యం కల్పించాలి.

(4) అసలు బాలకార్మిక వ్యవస్థ అనేదే ఉండకూడదు. దానిని పూర్తిగా నిర్మూలించాలి.

37. పురాతన – మధ్యయుగ యూరప్ రైతాంగంలో అధిక భాగం 'కట్టుబానిసలు' గా ఉండేవారు : బానిసత్వంపై నీ వ్యాఖ్యానాన్ని గుర్తించుము :

(1) బానిసలు లేకుంటే ఉత్పత్తి ఆగిపోయి ఉండేది కనుక అది మంచిదే.

(2) బానిసత్వం సహజ మానవ హక్కులకు వ్యతిరేకం.

(3) బలహీనులను బానిసలను చేకోవడం ఒక దశలో న్యాయమే.

(4) పరిశ్రమలలో, గనులలో, తోటలలో పనిచేయడానికి బానిసలు అవసరం.

38. భీతావహ పాలనలో రాజకీయ ప్రత్యర్థులను చంపడం వంటి విధానాలపై నీ అభిప్రాయం :

(1) నేను ఏకీభవిస్తాను
(2) నేను వ్యతిరేకిస్తాను
(3) ఇది పాలనలో ఒక భాగం
(4) అందరూ ఇలాగే చేయాలి

39. యూరప్‌లోని పారిశ్రామికీకరణ వలసల ఏర్పాటును మరింత వేగవంతం చేసింది. దీనిపై నీ స్పందన ఏమిటి ?

(1) నేను దీనితో ఏకీభవిస్తాను.
(2) నేను దీనితో ఏకీభవించను.
(3) పారిశ్రామికీకరణకు వలసలకు సంబంధం లేదు.
(4) ఏమీ చెప్పలేను.

40. పారిశ్రామిక విప్లవం నాటి ఆవిష్కరణలన్నీ శాస్త్రవేత్తలు మాత్రమే చేసారు : అనే అంశంపై నీ స్పందన :

(i) వాళ్లలో కొద్దిమంది మాత్రమే శాస్త్రజ్ఞులుగా శిక్షణ పొందారు.
(ii) కృతనిశ్చయం, ఆసక్తి కుతూహలం ఒక్కొక్కసారి అదృష్టకారణంగా అనేక ఆవిష్కరణలు చేయగలిగారు.

(1) (i) మాత్రమే సరైనది
(2) (ii) మాత్రమే సరైనది
(3) రెండూ సరైనవే
(4) రెండూ సరికావు

41. 18 వ శతాబ్దంలో ఫ్రెంచ్ సమాజం మూడు ఎస్టేటులుగా విభజించబడి ఉంది. మూడవ ఎస్టేటు ప్రజలు మాత్రమే పన్నులు చెల్లించేవాళ్లు. 1789 ముందు మధ్య యుగాల నుంచి కొనసాగుతూ వస్తున్న ఫ్యూడల్ వ్యవస్థలో భాగంగా ఈ ఎస్టేటుల సమాజం ఏర్పడింది. నాటి సమాజాన్ని ప్రతిబింబించే చిత్రాన్ని గుర్తించండి

(1)
మతాధిపతులు
↓
కులీన వర్గం
↓
సేవకులు

(2)
కులీన వర్గం
↓
మతాధిపతులు
↓
సేవకులు

(3)
మతాధిపతులు
↓
సేవకులు
↓
కులీన వర్గం

(4)
కులీన వర్గం
↓
సేవకులు
↓
మతాధిపతులు

42. కింది పట్టికలో ఇవ్వబడిన విభజన దేని ఆధారంగా జరిగింది ?

| విభాగం – 1 | విభాగం – 2 |
|---|---|
| కొలంబస్ | జేమ్స్ వాట్ |
| వాస్కోడిగామా | స్టీఫెన్ సన్ |
| అమెరిగో వెస్పూచి | మెక్ డం |
| మాజిలాన్ | డర్బీ |

(1) రాజులు - ఆవిష్కర్తలు (2) ఆవిష్కర్తలు - నావికులు
(3) నావికులు - ఆవిష్కర్తలు (4) నావికులు – రాజులు

43. పారిశ్రామిక విప్లవం కాలంలో జరిగిన సంఘటనల వరుస :
(1) మార్కెట్లకు వస్తు తరలింపు → ముడి సరుకుల అన్వేషణ → ఇంగ్లాండులో ఉత్పత్తి.
(2) ముడి సరుకుల అన్వేషణ → మార్కెట్లకు తరలింపు → ఇంగ్లాండులో ఉత్పత్తి.
(3) ఇంగ్లాండులో ఉత్పత్తి → మార్కెట్లకు తరలింపు → ముడి సరుకుల అన్వేషణ.
(4) ముడి సరుకుల అన్వేషణ → ఇంగ్లాండులో ఉత్పత్తి → మార్కెట్లకు తరలింపు.

44. పట్టికలోని ఖాళీ డబ్బాను సరైన పదాన్ని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఆహార ధాన్యాల కొరత → | → | పేద ప్రజలు ఆహారం కొనలేరు → | చిక్కిన శరీరాలు → | మరణాల సంఖ్య పెరగడం |


(1) పౌష్టికాహార లభ్యత (2) సామాజిక అశాంతి
(3) రోగాల వ్యాప్తి (4) పెరిగిన ఆహార ధరలు

45. 1453 లో కాన్‌స్టాంటినోపుల్‌ని కూలదోసి తూర్పు రోమను సామ్రాజ్య స్థానాన్ని తీసుకున్న సామ్రాజ్యం
(1) ఈజిప్టు సామ్రాజ్యం (2) టర్కీ లేదా ఒట్టోమన్ సామ్రాజ్యం
(3) ఫ్రెంచి సామ్రాజ్యం (4) మంచూరియా సామ్రాజ్యం

46. క్రింది వాక్యాలు ఈ దేశానికి చెందినవి.
(i) జాతిని ఏకం చేసే ఉద్యమానికి ప్రష్యా నాయకత్వం వహించసాగింది.
(ii) విలియం – I చక్రవర్తిగా ప్రకటింపబడ్డాడు.
(1) జర్మనీ (2) ఇటలీ
(3) అమెరికా (4) బ్రిటన్

**1450 – 1800 మధ్య కాలంలో ఇవ్వబడిన బార్ గ్రాఫ్‌ను పరిశీలించి 47-50 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

1450–1800 మధ్య కాలంలో
యూరప్‌లో ప్రచురితమైన పుస్తకాలు




47. 17 వ శతాబ్దంలో ముద్రించబడ్డ పుస్తకాలు సుమారుగా
   (1) 20 కోట్లు  (2) 40 కోట్లు
   (3) 55 కోట్లు  (4) 60 కోట్లు

48. 18 వ శతాబ్దంలో పుస్తకాల ముద్రణ ఎందువల్ల ఎక్కువై ఉండవచ్చు ?
   (1) పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం  (2) పెరిగిన పుస్తక పఠనంపై ఆశక్తి
   (3) ప్రపంచవ్యాప్త విస్తరణ  (4) ఇవన్నీ

49. మొదటగా కాగితాన్ని కనుగొన్న, అచ్చులతో ముద్రణ చేసిన వారు :
   (1) జపనీయులు  (2) భారతీయులు
   (3) చైనీయులు  (4) జర్మన్లు

50. మొదటగా ముద్రించబడిన పుస్తకం :
   (1) మహాభారతం  (2) రామాయణం
   (3) భగవద్గీత  (4) బైబిలు

**ఇవ్వబడిన సమాచారాన్ని పరిశీలించి 51-52 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

| | | |
|---|---|---|
| లివర్ లు | - | ఫ్రాన్స్‌లో ద్రవ్య కొలమానం (కరెన్సీ) 1794 నుంచి నిలిపివేయబడినది. |
| మతాధిపతులు | - | చర్చిలో ప్రత్యేక విధులతో సంబంధం ఉన్న వ్యక్తుల బృందం. |
| టైద్స్ | - | చర్చి విధించిన పన్ను. దీని ప్రకారం వ్యవసాయ ఉత్పత్తిలో పదవ వంతు చర్చికి చెల్లించాలి. |
| టెయిలే | - | ప్రభుత్వానికి నేరుగా కట్టే పన్ను. |
| కులీనులు | - | ధనిక భూస్వాములు, రాజ కుటుంబీకులు, పాలకవర్గం. |

51. 1794 కు ముందు ఫ్రాన్స్ ద్రవ్య కొలమానం ?
   (1) టెయిలే  (2) టైద్స్
   (3) లివర్  (4) ఇవన్నీ

52. చర్చికి చెల్లించాల్సిన పన్ను :
   (1) టెయిలే  (2) టైద్స్
   (3) లివర్  (4) ఇవన్నీ

53. నేడు యూరప్‌లోని ప్రముఖ దేశాలలో ఫ్రాన్స్ ఒకటి. దాని రాజధాని నగరం :

(1) పారిస్  (2) రోం

(3) లండన్  (4) మాస్కో

54. ప్రష్యా రాజ్యం స్థానంలో ఏర్పాటైన దేశాన్ని ప్రస్తుతం ఇలా పిలుస్తున్నారు.

(1) ఇటలీ  (2) జర్మనీ

(3) ఇజ్రాయెల్  (4) పాలస్తీనా

55. నేటి ఖగోళ శాస్త్రవేత్తలకు మార్గదర్శి

(i) కోపర్నికస్  (ii) టాలమీ  (iii) గెలీలియో

(1) (i) మాత్రమే  (2) (ii) మాత్రమే

(3) (iii) మాత్రమే  (4) ఇవన్నీ

56. ప్రస్తుత మన ప్రధాన మంత్రి

(1) వెంకయ్య నాయుడు  (2) నరేంద్ర మోది

(3) రామనాథ్ కోవింద్  (4) చంద్రబాబు నాయుడు

57. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ప్రభుత్వంలో విధాన, కార్యనిర్వాహక, న్యాయ విభాగాల మధ్య అధికార విభజనను 'The Spirit of the Laws' అనే గ్రంథంలో ఎప్పుడో తెలిపినదెవరు ?

(1) మాంటెస్క్యూ  సో

(3) ఎరాస్మస్  (4) చార్లెస్ -1

58. క్రైస్తవుల పవిత్ర గ్రంథం :

(1) రామాయణం  (2) మహాభారతం

(3) బైబిలు  (4) ఖురాన్

59. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న పౌర హక్కులకు మూలాధారమైన "మానవ పౌర హక్కుల ప్రకటన" చేసిందెవరు ?

(1) థామస్ మూర్ - ఇంగ్లాండ్ (2) థామస్ జెఫెర్సన్ - ఫ్రాన్స్

(3) మహాత్మా గాంధీ - భారత్ (4) అబ్రహాం లింకన్ - అమెరికా

60. ప్రస్తుతం భారతదేశంలో ఓటు హక్కుకు ఉండవలసిన వయసు :

(1) 20 (2) 19

(3) 18 (4) 21

**ఇవ్వబడిన మ్యాపును పరిశీలించి 61-63 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి :**




61. పై పటాన్ని ఉపయోగించి మనం ఏ విషయాన్ని వివరించవచ్చు ?

(1) ప్రష్యా నాయకత్వంలో జర్మనీ ఏకీకరణ.

(2) సార్డీనియా నాయకత్వంలోని ఇటలీ ఏకీకరణ.

(3) ప్రపంచ యుద్ధాలు - కూటములు

(4) నెపోలియన్ రాజ్యాలు

62. ద్వీపానికి ఉదాహరణ :

(1) కోర్సికా (2) వెనీషియా


(3) సార్డీనియా (4) రోమ్

63. ఇటలీ రాజధాని నగరం పేరు :

(1) నేపుల్స్ (2) రోమ్

(3) సిసిలీ (4) సార్డీనియా

ఇవ్వబడిన మ్యాపును పరిశీలించి **64-67** ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.




64. ప్రపంచాన్ని మొదటగా చుట్టి వచ్చిన నావికుడు ఎవరు ?

(1) వాస్కోడగామా (2) కొలంబస్

(3) మాజిలాన్ (4) వెస్పూచి

65. మొదటగా అమెరికాను కనుగొన్న నావికుడు ఎవరు ?

(1) వాస్కోడగామా (2) కొలంబస్

(3) మాజిలాన్ (4) వెస్పూచి

66. ఎక్కువ మంది నావికా అన్వేషకులు ఏ ఖండానికి చెందిన వారు ?

(1) ఆసియా (2) ఉత్తర అమెరికా


(3) ఆఫ్రికా (4) యూరప్

67. మొదటగా ఫిలిప్పైన్స్, ఇండోనేషియాలను చేరుకున్న నావికుడెవరు ?

(1) వాస్కోడగామా (2) కొలంబస్

(3) మాజిలాన్ (4) వెస్పూచి

ఇవ్వబడిన మ్యాపును పరిశీలించి 68-72 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.




68. క్రింద ఇవ్వబడిన ఏ దేశం గుండా కర్కట రేఖ పోతుంది ?
(1) అలస్కా (2) కెనడా (3) గ్రీన్ లాండ్ (4) మెక్సికో

69. ఉత్తర అమెరికా ఖండానికి తూర్పు సరిహద్దుగా గల మహాసముద్రము ఏది ?
(1) అట్లాంటిక్ (2) పసిఫిక్ (3) హిందూ (4) ఆర్కిటిక్

70. అట్లాంటిక్ మహా సముద్రములో గల ద్వీప సముదాయం
(1) హవాయి దీవులు (2) మాల్దీవులు
(3) వెస్ట్ ఇండీస్ (4) ఫిలిప్పైన్స్


71. ఉత్తర అమెరికాలోని పెద్ద దేశం
(1) కెనడా (2) అమెరికా సంయుక్త రాష్ట్రాలు
(3) అలస్కా (4) మెక్సికో

72. పోర్చుగల్ నుండి అమెరికాకు ప్రయాణించడానికి ఏ దిక్కులో ప్రయాణించవలసి ఉంటుంది ?



(1) 


(2) 


(3) 


(4) 

73. భౌగోళిక అన్వేషణలో ఈ దేశాలకు చెందిన నావికులు ముఖ్య పాత్ర పోషించారు.
(1) అమెరికా - రష్యా
(2) పోర్చుగల్ - స్పెయిన్
(3) భారత్ - పాకిస్తాన్
(4) చైనా - జపాన్

74. "ప్రాతినిధ్యం లేనిదే పన్ను చెల్లింపు లేదు" అనే నినాదాన్ని 1774 లో లేవదీసిన ఉద్యమం :
(1) అమెరికా స్వాతంత్ర్యం
(2) ఇంగ్లాండ్ - మహోన్నత విప్లవం
(3) భారత స్వాతంత్ర్య ఉద్యమం
(4) ఫ్రెంచి విప్లవం

75. మానవ పౌర హక్కుల ప్రకటనలో గల అంశాన్ని గుర్తించండి :
(i) మానవులు స్వేచ్ఛాజీవులుగా పుట్టారు; హక్కులు అందరికీ సమానంగా వర్తిస్తాయి.
(ii) స్వేచ్ఛ అంటే ఇతరులకు హాని కలిగించని ఏదైనా చేసే అధికారం.
(1) (i) మాత్రమే కలదు
(2) (ii) మాత్రమే కలదు
(3) పై రెండూ కలవు
(4) ఏదీ లేదు

76. ఒక్క తుపాకీ గుండు పేలకుండా ఒక్క రక్తం బొట్టు చిందకుండా అత్యున్నత అధికారాన్ని పార్లమెంటుకి బదిలీ చేసిన రక్తరహిత విప్లవం :
(1) ఇంగ్లాండు విప్లవం
(2) అమెరికా స్వాతంత్ర ఉద్యమం
(3) ఫ్రెంచి విప్లవం
(4) 1830 ఫ్రాన్స్ విప్లవం

77. ప్రపంచానికి ఫ్రెంచి విప్లవం అందించిన నినాదాలు :
(1) కమ్యూనిజ భావాలు
(2) మానవ హక్కులు
(3) బానిసత్వ నిర్మూలన
(4) స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

78. విప్లవాల నుంచి తెలుసుకోవలసిన విషయం :
(1) ప్రజలు పాలకులపై తిరగబడరాదు.
(2) రాజుకు పన్నులు సకాలంలో చెల్లించి, యుద్ధాలకు సహకరించాలి.
(3) పాలకులు అన్యాయం చేసినా ప్రజలు విధేయులుగా ఉండాలి.
(4) విప్లవంతో సంబంధం లేకుండా హక్కులు మానవులకు లభించలేదు.

79. ఇటలీ ని ఏకీకరణకు కృషి చేసిన ప్రముఖులు
(1) కవూర్ - మాజిని - గారిబాల్డీ
(2) హిట్లర్ - ముస్సోలిని
(3) బిస్మార్క్ - చార్లెస్-X
(4) నెపోలియన్ - మెటర్ నిచ్

80. "ది సివిలైజేషన్ ఆఫ్ ద రినైసాన్స్ ఇన్ ఇటలీ" అనే పుస్తకంలో 1860 జాకబ్ బర్క్‌హార్ట్ అన్న చరిత్రకారుడు ప్రస్తుతించిన అంశం :
(1) పునర్జన్మ
(2) పునరుజ్జీవనం
(3) యదార్థవాదం
(4) మానవతావాదం